RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక

పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక
పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.
జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్
ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 124 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య శుక్రవారం 31-10-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR



## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్,

# ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

## నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం

**శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ**

**ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం**

**నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి, అక్టోబర్ 30(పల్నాటి సాక్షి) :యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ,

ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

2 లో

## ఏఐతో అదరగొట్టిన గూగుల్..

# ఆదాయంలో ఆల్ టైమ్ రికార్డ్!

**చరిత్రలో తొలిసారి 100 బిలియన్ డాలర్ల త్రైమాసిక ఆదాయాన్ని ప్రకటించిన ఆల్ఫాబెట్**

- సెర్చ్, యూట్యూబ్, క్లౌడ్ విభాగాల్లో రెండంకెల వృద్ధి నమోదు
- జెమినీ యాప్‌కు 650 మిలియన్లకు పైగా నెలవారీ యాక్టివ్ యూజర్లు
- ఏఐ ఆధారిత సేవలతో గణనీయంగా పెరిగిన గూగుల్ సెర్చ్ ప్రశ్నలు
- క్లౌడ్ బ్యాక్‌లాగ్ 155 బిలియన్ డాలర్లకు చేరినట్టు వెల్లడించిన పిచాయ్
- 300 మిలియన్లు దాటిన గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్లు



మిగతా 2లో...

## డైవర్షన్ కోసమే వైసీపీ కుట్ర: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



అమరావతి, అక్టోబర్ 30(పల్నాటి సాక్షి): తనను లక్ష్యంగా చేసుకుని వైసీపీ చేస్తున్న ఆరోపణలను మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజు గురువారం అమరావతిలో ఖండించారు. భగవద్గీతను తాను అవమానపరిచినట్లు వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. రాజ్యాంగం వల్ల దళితుల జీవిత ప్రమాణాలు మెరుగుపడ్డాయని తాను వ్యాఖ్యానించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మొంథా తుపాన్ ప్రభావంతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్నసేవలను డైవర్ట్ చేసేందుకే వైసీపీ ఈ తరహా కుట్రకు తెర తీసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాను దళిత హిందువునని.. కానీ భూమన కరుణాకర్ రెడ్డిలాగా ఇంట్లో ఒక మతం, బయట పదవుల కోసం మరో మతం ఆచరించే వ్యక్తిని కాదంటూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు స్పష్టం చేశారు. అయినా తాను చేసిన వ్యాఖ్యలకు హిందువుల మనోభావాలు దెబ్బతిని ఉంటే ఒక హిందూ సోదరుడిగా అందరికీ క్షమాపణలు చెబుతున్నానని ఆయన ప్రకటించారు.

## వరి పొలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం



అమరావతి, అక్టోబర్ 30(పల్నాటి సాక్షి): గత మూడు రోజులుగా కురిసిన వానలకు కృష్ణా జిల్లా కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణాపురం ఆర్.సి.యం చర్చి వద్ద తుఫాన్ దాటికి వరి పొలాలు పడిపోయాయి. ప్రభావిత ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించి రైతులతో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పాల్గొన్నారు.

## ఆ వాట్సాప్ మెసేజ్‌తో జాగ్రత్త..



అమరావతి, అక్టోబర్ 30(పల్నాటి సాక్షి): ఏపీలో కొత్త రకం సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. "ఆర్‌టీవో చలాన్" పేరుతో వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా మెసేజ్‌లు షేర్ అవుతున్నాయి. ఈ మెసేజ్‌లతో పాటు ఒక "ఆర్‌టీవో చలాన్ ఏపీకే" ఫైల్‌ను పంపిస్తూ వాహనదారులను టార్గెట్ చేస్తున్నారు. "మీ వాహనంపై ఈ-చలాన్ నమోదైంది, వెంటనే చెక్ చేయకపోతే కోర్టులో ఎఫ్ఐఆర్ దాఖలవుతుంది" అనే బెదిరింపు సందేశంతో ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఫోన్‌లోని కాంటాక్టులు, మెసేజ్‌లు వంటి సమాచారం హ్యాకర్లకు చేరిపోతోంది. ఇంకా, ఆ ఫోన్ నుంచి ఇతర కాంటాక్టులకు కూడా అదే మాల్వేర్ ఆటోమేటిక్‌గా షేర్ అవుతోంది.

## తుఫాను బాధితులకు నిత్యవసరాల పంపిణీలో పాల్గొన్న మంత్రి మనోహర్



అమరావతి, అక్టోబర్ 30(పల్నాటి సాక్షి): మొంథా తుఫాన్ ప్రభావంతో పట్టణంలో అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న పేదలకు గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు కాలనీలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న మంత్రి మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో 4,553 పునరావాస కేంద్రాలలో 9,451 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. పట్టణంలో 8 పునరావాస కేంద్రాలలో ఉన్న 615 మందికి 25 కేజీల చొప్పున బియ్యం, కూరగాయలు, సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సింహ, తహసిల్దార్ కెవి గోపాలకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ తాడి బోయిన రాధిక, కమిషనర్ బి రామ అప్పలనాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన నీరు.. అధికారులు అప్రమత్తం



మిగతా 2లో...

## అపార పంట నష్టం.. బాధితులకు అండగా ప్రభుత్వం



మిగతా 2లో...

# యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు.

గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేశ్

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు.

# ఏఐతో అదరగొట్టిన గూగుల్.. ఆదాయంలో ఆల్ టైమ్ రికార్డ్!

టెక్ దిగ్గజం, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ చరిత్ర సృష్టించింది. తన చరిత్రలో తొలిసారిగా ఒకే త్రైమాసికంలో 100 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8.80 లక్షల కోట్లు) ఆదాయాన్ని సాధించి సరికొత్త రికార్డు నమోదు చేసింది. సెర్చ్, క్లౌడ్, యూట్యూబ్ సహా అన్ని కీలక విభాగాల్లోనూ బలమైన రెండంకెల వృద్ధిని సాధించడం వల్లే ఇది సాధ్యమైందని ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు.కంపెనీ 2025 మూడో త్రైమాసిక (%u%3) ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా సుందర్ పిచాయ్ ఈ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జెమినీ యాప్ నెలవారీ యాక్టివ్ యూజర్ల సంఖ్య 650 మిలియన్లు దాటింది. గత త్రైమాసికంతో పోలిస్తే జెమినీపై వచ్చే ప్రశ్నలు మూడు రెట్లు పెరిగాయి" అని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ కంపెనీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన స్పష్టం చేశారు.క్లౌడ్ విభాగం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, ఏఐ ఆధారిత ఆదాయం దీనికి ముఖ్య కారణమని పిచాయ్ అన్నారు. "క్లౌడ్ బ్యాక్‌లాగ్ గత క్వార్టర్‌తో పోలిస్తే 46 శాతం పెరిగి 155 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే గూగుల్ వన్, యూట్యూబ్ ప్రీమియం వంటి పెయిడ్ సబ్‌స్క్రిప్షన్ల సంఖ్య 300 మిలియన్ల మార్కును దాటింది" అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 40 భాషల్లో ప్రారంభించిన 'ఏఐ మోడ్'కు రోజూ 75 మిలియన్ల మంది యాక్టివ్ యూజర్లు ఉన్నారని, ఇది సెర్చ్ ప్రశ్నల పెరుగుదలకు దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు.గూగుల్ సర్వీసెస్ ఆదాయం ఈ త్రైమాసికంలో 14 శాతం వృద్ధితో 87 బిలియన్ డాలర్లకు చేరిందని గూగుల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ఫిలిప్ షిండ్లర్ తెలిపారు. సెర్చ్, యూట్యూబ్ విభాగాల్లో నమోదైన వృద్ధి దీనికి కారణమని చెప్పారు. గూగుల్ సెర్చ్ ఆదాయం 15 శాతం పెరగ్గా, రిటైల్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాలు ప్రధాన పాత్ర పోషించాయని వివరించారు.

# అపార పంట నష్టం.. బాధితులకు అండగా ప్రభుత్వం

అనంతపురం: మొంథా తుఫాన్‌ను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. తుఫాన్ గురించి ప్రధాని మోదీ స్వయంగా ఆరా తీశారని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అపార పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సంబంధించి, పంట నష్టం అంచనాలకు సర్వే బృందాలు పని చేస్తున్నాయని వివరించారు. పంట నష్టం జరిగిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద సాయం అందేలా చర్యలు చేపడుతున్నట్లు అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. బీమా, లోన్ సౌకర్యాలు పథకంలో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులను అన్ని విధులుగా ఆదుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలయ్యే లాగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం దీనిని సక్రమంగా అమలు చేయలేక ఇబ్బందులు తలెత్తాయని ఆరోపించారు. నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ పార్టీ తరఫున ఓ నోట్ తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తామని మాధవ్ వెల్లడించారు.

## ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన నీరు.. అధికారులు అప్రమత్తం

అమరావతి, అక్టోబర్ 30: మొంథా తుపాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలు, ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరద నీటితో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకు వరద పోటెత్తింది. గురువారం బ్యారేజీకు 4.20 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ఉన్నతాధికారులు జారీ చేశారు. అయితే గురువారం సాయంత్రానికి బ్యారేజీ వద్ద వరద నీరు మరింత వచ్చి చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కులకు వరద నీరు చేరే అవకాశం ఉందని అంటున్నారు.

# దెబ్బతిన్న పంట పరిశీలించి ఆదుకుంటామని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ





ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): ప్రత్తిపాడు నియోజకవర్గంలో పంట దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం,పెద్దిపాలెం గ్రామాల్లో భారీ ఈదురుగాలులు,వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.రైతుల పంటనష్టాలను ఏవో జోకా అమృతతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ గురువారం పరిశీలించారు.ప్రత్తి,వరి పంటలతో పాటు అరటి,బొప్పాయి,ఆకుకూరలు,కూరగాయల పంటలు కూడా నష్టపోయిన పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించి,స్థానిక రైతులు,వ్యవసాయ శాఖ నుండి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ ప్రభావానికి గురైన ప్రాంతాల్లో పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయాలని అధికారులకు సూచించామని తెలిపారు. ప్రాథమికంగా చాలా రకాల పంటలు నష్టపోయిన విషయం గమనించామని,పూర్తి నివేదిక అందిన వెంటనే రైతుల నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు.తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సత్యంశెట్టి సీతారామ్,బొల్లు వెంకటేశ్వరరావు,బొండాడ నారాయుడు,గొంప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల విషయంలో ఉదారత చాటుకున్న కోటా రహీం రెడ్డి.





బాపట్ల పల్నాటి సాక్షి(అక్టోబర్ - 30): బాపట్ల మండలం పోతిరాజు కొత్తపాలెం గ్రామంలోని మొంథా తుఫాను కారణంగా వికలాంగుల కాలనీలో నివసిస్తున్న వారికి ఆహారం అందక ఇబ్బంది కలుగుతుందనే సమాచారం అందుకున్న కోట రహీం రెడ్డి వెంటనే స్పందించి ఆయన 110 మందికి భోజనాన్ని అందించారు. అలాగే అక్కడి ప్రజలకు తుఫాన్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య నియమాలు, శుభ్రతపై సూచనలు చేశారు. కాలనీ వాసులందరూ కోట రహీంరెడ్డి గారిని ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.

# పెనుమూడి కృష్ణానది లో వరద ప్రవాహాన్ని పరిశీలించిన కలెక్టర్.

## ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారి.



రేపల్లె,పల్నాటి సాక్షి ( అక్టోబర్ 30 ): పెనుమూడి పుష్కర్ ఘాట్ వద్ద కృష్ణా నది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గురువారం, రేపల్లె మండలం పెనుమూడి పుష్కర ఘాట్ వద్ద కృష్ణానది వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలో అధిక వర్షపాతం నమోదైనదని ఆయన తెలిపారు. ఎగువ నుండి వస్తున్న వరద నీటిని దిగువ ప్రాంతాలకు వదులుతున్న నేపథ్యంలో కృష్ణానదిలో వరద ప్రవాహం ఎక్కువైందని ఆయన తెలిపారు. దీని కారణంగా ప్రకాశం బ్యారేజీ నుండి నీటిని వదులుతున్నారని, ప్రస్తుతం కృష్ణానదిలో 5 లక్షల 67 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుందని ఆయన తెలిపారు. ఈ వరద నీరు రాత్రికి ఇంకా పెరిగే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెండవ ప్రమాద హెచ్చరిక అమలులో ఉందని ఆయన తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా బస్తాలలో ఇసుకను నింపాలని రివర్ కన్జ్యూలేటర్ ఏ ఈ నాగేశ్వర్ నాయక్ కి ఆదేశించారు. మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని, వెళ్లిన వారు వెనక్కి రావాలని ఆయన తెలిపారు.పెనుమూడి పుష్కర ఘాటుకు ఆనుకుని ఉన్న పల్లెపాలెంలోని ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లే మత్స్యకారులకు 50 కేజీల బియ్యం అందజేస్తారని ఆయన తెలిపారు. పనిలోకి వెళ్ళని మత్స్యకారులకు 1000 నుండి 3000 వరకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేస్తారని ఆయన తెలిపారు. వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్యం సరిగా లేకపోతే పీహెచ్సీ సెంటర్లకు వెళ్లాలని ఆయన సూచించారు. తుఫాను ప్రభావం కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు సరఫరాను పునర్దించడమైనదని ఆయన తెలిపారు. వరద కారణంగా బాపట్ల జిల్లాలో ఒక్క ప్రాణం నష్టం కూడా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. కృష్ణా నదిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండనున్నందున, ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, తాసిల్దార్ల సూచనలతో ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజర్వ్ కన్జర్వేటర్ నాగేశ్వర నాయక్, పోలీస్ సిబ్బంది, ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు నగదు, నిత్యావసర వస్తువులు పంపిణీ



పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ వరద బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం సత్యవేడు మండలం దాసుకుప్పం లోని వరద బాధితులకు ప్రభుత్వ సాయం రూ.1000లు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సాయం అందుకున్న వారంతా ఎస్టీ కుటుంబాలకు చెందిన వారని, వారి ఇళ్లలోని నీరు చేరడంతో ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసుల రక్తదాన శిబిరంలో పోట్లపూడి రాజేష్ యువత






పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా గురువారం నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రక్తదాన శిబిరంలో టిడిపి నేత,ఎస్ జె జెవెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్ యువత స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ యువత సుమారు 20 మంది యువకులు రక్తదానం చేశారు.అనంతరం నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు,పట్టణ సీఐ బాబి,ఎస్సై ఆదిలక్ష్మి లు ధ్రువపత్రాలను అందజేశారు.అలాగే స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడానికి సహకరించిన టిడిపి నేత పొట్లపూడి రాజేష్ ను డీఎస్పీ చెంచు బాబు,సిఐ బాబీలు అభినందించారు.ఈ సందర్భంగా పోట్లపూడి రాజేష్ మాట్లాడుతూ ఏటా పోలీసుల అమర వీరుల దినోత్సవ సందర్భంగా నాయుడుపేట పట్టణంలో పోలీసులు ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరంలో తమ యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హాస్టల్ విద్యార్థినులకు అభయహస్తం ఇచ్చిన... 786 రఫీ



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి 786 రఫీ నీ కలిసిన ..ప్రభుత్వ బాలికల కళాశాల వార్డెన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చర్స్ సేవ చేయడంలో 786 రఫీకి సాటి లేరు సేవా అంటే 786 రఫీ.. 786 రఫీ అంటే సేవ తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో విన్నమాలలో ఆఫీస్ పక్కన ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహమును ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడనుండి విద్యార్థినిలు శ్రీ పసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాలకు మరియు జడ్పీ బాయ్స్ హై స్కూల్ కు. నడుచుకుంటూ రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండడంతో. ఈరోజు ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహము వార్డెన్ మరియు శ్రీ పెసల గుర్రపు శెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్. టిడిపి యువ నాయకుడు మరియు 786 సేవా సంఘం అధ్యక్షుడు. నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ. నీ కలవడం జరిగింది. విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పడంతో వెంటనే స్పందించిన 786 రఫీ. స్థానిక ఎమ్మెల్యే గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం మీకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసే వరకు. నా సొంత నిధులతో టాన్స్పోర్టేషన్ ఏర్పాటు చేస్తానని వాళ్లకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు లెక్చరర్స్. కల్లూరు గురవయ్య. రవి. రమణారావు. ఈశ్వరయ్య. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ అధ్వర్యంలో ఓజిలిలో బ్లడ్ క్యాంప్





పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా ఓజిలి మండలం లో గురువారం రోజున బ్లడ్ క్యాంప్ లో పాల్గొన్న ఓజిలి ఎస్సై శ్రీకాంత్, ప్రజాభూమి దినపత్రిక రీజనల్ బ్యూరో వల్లిపి విద్యాసాగర్, విద్యాసాగర్ అనుచరులు మరియు ఫ్రెండ్స్ ఆనం గోపి, జి రామయ్య(ప్రభ దొరవారినత్రం రిపోర్టర్), వి శశి, హరీష్, బాబి, చందు తదితరులుపాల్గొన్నారు

# తుఫాన్ బాధితులకు సాయం చేసిన టీడీపీ యువ నేత గవిరెడ్డి గురునాధ్



రౌతులపూడి,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా ఈదురు గాలులతో కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామంలో ఉండ వరహాలు ఇళ్ళు కూలిపోయింది.ఇళ్ళు కూలిపోవడంతో నిరాశ్రయులైన ఉండ వరహాలు కుటుంబ సభ్యులను పరామర్శించి మానవతా దృక్పథంతో 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సైన్యంలో ఒకరైన ప్రత్తిపాడు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గవిరెడ్డి గురునాధ్ తన వంతు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా గవిరెడ్డి గురునాథ్ మాట్లాడుతూ వారికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించడంతో పాటు ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి తీసికెళ్ళి ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా చిన్న వయసులోనే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న గురునాధ్ ని పలువురు అభినందించారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన – జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన కమిటీ



కాకినాడ జిల్లా/ జగ్గంపేట అక్టోబర్ 30: పల్నాటి సాక్షి ప్రతినిధి స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు మీసాల చినబాబు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులందరూ మర్యాదపూర్వంగా కలిశారు. వారిని జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు జీను పెద్దరాంబాబు,దవులూరి ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు మారిశెట్టి రాధా, తులా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తోలేటి సూర్యనారాయణ, కోశాధికారి భైరవ స్వామి, కార్యనిర్వాహక కార్యదర్శిపుర్రే సూరన్న, గేద్దమూరి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# నవజీవన్ ఆర్గనైజేషన్ – సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ పై అవగాహన




పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో ఈరోజు నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి- పి.యు- ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును నాయుడుపేట మండలం లోని పుదూరు గ్రామంలో ఉన్న " జెడ్.పి. హైస్కూల్" నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా ప్రాజెక్ట్ మేనేజర్ అయిన కె. బాలాజి మాట్లాడుతూ, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. శివప్రసాద్, ఉపాధ్యాయులు కె. శ్రీ నివాసులు, యస్.కె. ముస్తఫా, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి, టి. శ్రావణి, పి.ఇ లు మరియు 110 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. తదుపరి విద్యార్థులుతో కలిసి పుదూరు గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదుపరి ఇందిరా కాలనీ ఏరియాలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం కోసం మీటింగ్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో 60 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. వీరిలో 10 మంది ప్రజలుకు నవజీవన్ సంస్థ ఎ.యన్.యమ్ జి.శ్రీలత ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు చేయించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

# డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ తో కలిసి అవనిగడ్డ లో పర్యటించిన ఎమ్మెల్సీ జయమంగళ







కైకలూరు ం పల్నాటిసాక్షి ప్రతినిధి ఈరోజు అనగా గురువార%శీ% ఉదయం అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించి మొంథా తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ నీట మునిగిన పొలాల్లోకి స్వయంగా దిగి నష్ట తీవ్రతను రైతుల నుండి, జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల నుండి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలబడుతుందని, నష్ట తీవ్రతపై ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ శ్రీ %ణ.ఖ% బాలాజీ మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర వాసంశెట్టి సుభాష్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు పాల్గొని తుపాను తీవ్రత కారణంగా జరిగిన నష్టాన్ని వివరించారు.

# వరద నష్టాన్ని అంచనా లపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు.





బాపట్ల జిల్లా ఇంచార్జ్, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 30): జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల పంట నష్టాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ. వి.సీ హాల్ లో తుఫాను ప్రభావంవల్ల దెబ్బతిన్న పంట నష్టాల అంచనాలు,కృష్ణా నది, నల్లమడ కాలువలు ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల వివరాలను తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన పంటలు నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను తగ్గినప్పటికీ కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రవాహం పెరిగినందున మరియు గుంటూరు జిల్లా నుండి వచ్చే నల్లమడ వాగు ప్రవాహం పెరిగినందున చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది నుండి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నందున భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రేపల్లె బట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## సమన్వయంగా పని చేయడంతోనే తుఫాను నష్టాన్ని నివారించగలిగాము... మంత్రులు కొలుసు, గొట్టిపాటిలు.





బాపట్ల జిల్లా ఇంచార్జ్, పల్నాటి సాక్షి ( అక్టోబర్ 30): సమగ్ర ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారానే మొంథా తుపాను భారీ నష్టాన్ని తగ్గించగలిగినట్లు జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలైన పర్చూరు, కారంచేడు మండలాలలో విస్తృతంగా జిల్లా ఇంచార్జి మంత్రి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కలిసి గురువారం పర్యటించారు. వాడరేవు–పిడుగురాళ్ల మధ్య నిర్మిస్తున్న జాతీయ రహదారిని అడ్డంగా తవ్వించిన పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామం వద్ద పరిశీలించారు. జాతీయ రహదారిని తవ్వించిన ప్రాంతంలోనే గతంలో చిన్న వాగును మూత వేయడం ద్వారానే పర్చూరు మండలాన్ని వరద నీరు చుట్టుముట్టిందని గ్రామస్తులు మంత్రుల దృష్టికి తెచ్చారు. తక్షణమే జాతీయ రహదారి నిర్మిస్తున్న సదరు గుత్తేదారుడు దిగ్విజయ్ సింగ్ తో మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య పునరావృతం గాకుండా రహదారి నిర్మించాలని సూచించారు. కారణాలు చెప్పడం మాని గతంలో ఇదే ప్రాంతంలో వాగు వెళ్తుంటే కల్వర్టు ఎందుకు నిర్మించలేదని గుత్తేదారని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనమే ముఖ్యం, సమస్యలు రాకుండా సమగ్ర ప్రణాళికతో నిర్మించాలని సూచించారు. జాతీయ రహదారిపై నిర్మిస్తున్న టోల్ గేట్ వద్ద పర్చూరు వాగు గండి పడిన ప్రాంతాన్ని మంత్రులు పరిశీలించారు. కప్పల వాగు(మొండి వాగు) ఉధృతికి జాతీయ రహదారి అయిదు మీటర్లకు పైగా కోతకు గురైన ప్రాంతాలు, పర్చూరు మండలంలో వరద నీట మునిగిన పొలాలు, కారంచేడు మండలంలో నీట మునిగిన పొలాలను మంత్రులు పరిశీలించారు. కారంచేడు మండలం కుంకులమర్రు గ్రామంలో కొమ్మమూరు కెనాల్ కాల్వ గండ్లు పడిన ప్రాంతం, పర్చూరు వాగు, కొమ్మమూరు కెనాల్ ఉధృతికి ప్రమాదకరంగా ఒకే చోట కలిసి ప్రవహిస్తున్న ప్రాంతాలను మంత్రులు పరిశీలించారు.సెంటు భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని ఇప్పిస్తామని జిల్లా ఇంచార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం అంచనాలను వేయాలని అధికారులకు సూచించామన్నారు. రైతుల నష్టాన్ని పూడ్చలేం, నష్టపోయిన ప్రతి రైతులు ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటామన్నారు. తుపాను బీభత్సంతో పొగాకు రైతులు మరింత నష్టపోయారన్నారు. పరిపాలనపై ఎంతో అనుభవం ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్ టి జి ఎస్ వేదికగా మంత్రి నారా లోకేష్ బాబు, పంచాయతీలపై ఎంతో పట్టు ఉన్న ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సారథ్యం, జిల్లా అధికారుల సమగ్ర ప్రణాళికలతో ఒక్క ప్రాణ నష్టం జరగలేదన్నారు. జిల్లా అధికారులు సమన్వయం, నిరంతరం పర్యవేక్షించడంతోనే నష్టాన్ని భారీగా తగ్గించగలిగామన్నారు. 5వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పర్చూరు వాగులో 11వేల క్యూసెక్కుల నీరు ప్రవహించడంతో సుమారుగా పదివేల ఎకరాలు నీట మునిగాయన్నారు. తుపాను బీభత్సంతో ఎగువ నుంచి వరదనీరు పర్చూరుకు చేరడంతో జాతీయ రహదారిని పది మీటర్ల మేర తొలగించామన్నారు. రైతులకు మేలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మిగిలిపోయిన పొగాకు కొనుగోలు చేయడానికి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి అపార నష్టం జరిగిందని, తక్షణమే సర్వే పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు వర్ణించారు. బాపట్ల జిల్లాలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందన్నారు. ఎగువన పడిన వర్షం నీటితో వాగులన్ని పొంగి పొర్లు తున్నాయన్నారు. పర్చూరు, బాపట్ల నియోజకవర్గాల మీదుగా వరద నీరు సముద్రంలోకి చేరుతున్నాయని వివరించారు. పర్చూరు నియోజకవర్గంలోని వేల ఎకరాల పొలాలన్ని నీట మునిగాయని మంత్రి చెప్పారు. సమస్యలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, రైతులకు పరిహార అందించేందుకు కృషి చేస్తామన్నారు. విద్యాశాఖకు రాష్ట్రమంతా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. స్తంభాలు కూలిపోవడం, విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో గురువారం ఉదయానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు.వాడరేవు–పిడుగురాళ్ల జాతీయ రహదారిని క్షేత్రస్థాయిలో సక్రమంగా పరిశీలించకపోవడం, అంచనాలు సరిగా వేయకుండా నిర్మించడంతోనే పర్చూరు మండలానికి వరద నీరు చుట్టుముట్టిందని ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరులో 30 వాగులు ఉండగా అన్ని పొంగిపొర్లుతున్నాయన్నారు. పర్చూరులో పలు కాల్వలు, వాగులకు గండ్లు పడి అపార నష్టం వాటిల్లిందన్నారు. వీటి మరమ్మతులకు గతంలోనే రూ.78 కోట్లతో అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. నష్టం అంచనాలు త్వరగా వేయాలని, సర్వే త్వరగా చేపట్టాలని అధికారులను కోరినట్లు తెలిపారు.వారితో పాటు ఆర్డిఓ పి గ్లోరియా, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఉప కలెక్టర్ లవన్న, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## పట్టణంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్లో వర్షం నీళ్ల తోడించాలి.

- ఉపాధి కోల్పోయిన ఎన్టీఆర్ నగర్ ప్రజలందరికీ నిత్యవసర సరుకులు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం అందించాలి.
- పాత జగనన్న కాలనీవాసులకు ప్రభుత్వం అండగా ఉండాలి.





రేపల్లె,పల్నాటి సాక్షి ( అక్టోబర్ 30): పట్టణంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్లో వర్షం నీళ్ల తోడించాలని, ఉపాధి కోల్పోయిన ఎన్టీఆర్ నగర్ ప్రజలందరికీ నిత్యవసర సరుకులు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం అందించాలని మున్సిపల్ కమిషనర్ కే. సాంబశివరావు గారికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీగా వినతిపత్రంలి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ తుఫాను సందర్భంగా ప్రజలు ఉపాధి కోల్పోతున్నామని, తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని తమను ఆదుకోవాలని ఆందోళన చేసిన సందర్భంగా అధికారులు ఇచ్చినా భరోసా మేరకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించినటువంటి నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవాలని అన్నారు,రోడ్లు మరియు డ్రైనేజీలు లేకపోవడంతో ఇప్పటికి కూడా 2అడుగులు వర్షం నీళ్ళతో నిండిపోయి ఉన్నాయి జీవనం మొత్తం స్తంభించిపోయింది,ఉపాధి కోల్పోయారు అధికారులు,ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో పేదలను ఆదుకోవాలని,తక్షణం రోడ్ల మీద నీళ్ల తోడించి,వీధి దీపాలు వెలిగేలాగా చూడాలని, బ్లీచింగ్ చేయించి అంటువ్యాధులు రాకుండా ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వీ.ధనమ్మ, కో కన్వీనర్ కే. నాంచారమ్మ,ఐద్వా అధ్యక్షురాలు ఎస్ కే.షకీరా,అభివృద్ధి కమిటీ సభ్యులు పర్జనా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి అనగాని.








రేపల్లె, పల్నాటి సాక్షి( అక్టోబర్ 30): పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం తుఫాన్ ప్రభావంపై రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావాన్ని వీలైనంత వరకు తగ్గించడానికి కూటమి ప్రభుత్వం చేసిన కృషి ఒక చరిత్ర అన్నారు.గత ఆరు రోజులుగా సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్టీజీఎస్ మంత్రి లోకేష్ మైక్రో లెవల్లో పర్యవేక్షించారన్నారు. అనివార్య కారణాల వల్ల రెండు ప్రాణాలు పోయాయి తప్ప ప్రాణ,ఆస్థి నష్టాన్ని పెద్ద ఎత్తున తప్పించామన్నారు. తుపాన్ కారణంగా ప్రభావితులైన వారికి సీఎం చంద్రబాబు భారీగా సహాయం ప్రకటించారని వివరించారు. పంటలకు జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నామని,హెక్టార్ కు రూ.25 వేల వరకు పరిహారం ఇచ్చే అవకాశముందన్నారు. మత్స్యకారులకు అదనపు సహాయం చేస్తున్నామన్నారు. ఇళ్లు దెబ్బతిన్న వారిని కూడా ఆదుకుంటామన్నారు. కానీ బ్లూ మీడియా తుఫాన్ సమయంలో కూడా అబద్దాలను ప్రచారం చేసిందన్నారు. తుఫాన్ సమయంలో కూటమి పార్టీల నేతలంతా బూత్ లెవల్ నుండి రాష్ట్ర స్థాయి వరకు సహాయ చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. కానీ వారి ప్రభుత్వ హాయంలోగానీ, ఇప్పుడు గానీ వైసీపీ నేతలు తుఫాన్ వస్తే కనిపించలేదన్నారు. సీఎం చంద్రబాబు వెనువెంటనే తుఫాన్ ప్రాంతాల్లో బాధితుల వద్దకు వెళ్లి, పరామర్శించారన్నారు. కానీ గత ముఖ్యమంత్రి స్టేజ్ కట్టించుకొని బాధితులను ఆయన దగ్గరకే రప్పించుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, చేస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని వివరించారు. సమావేశంలో ఆర్డీవో రామలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రపురం అభినందించిన మంత్రి అనగాని.




రేపల్లె పల్నాటి సాక్షి ( అక్టోబర్ 30): పట్టణ మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఆకురాతి రామచంద్ర కి మున్సిపల్ కమిషనర్ గా పదోన్నతి రావడంతో ఆయన్ని గురువారం రాష్ట్ర స్టాంపులు రిజిస్ట్రేషన్లు శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అభినందించారు. రేపల్లె మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేశారని మంత్రి మంత్రి పేర్కొన్నారు. అలాంటి వ్యక్తికి రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించడం అభినందనీయమన్నారు. అభినందనలు తెలిపిన వారిలో ఆర్డీవో రామలక్ష్మి, తాసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, ఆర్ ఐ ప్రసాద్, పలువురు మున్సిపల్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం–నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి కూటమి ప్రభుత్వం రైతులు అన్ని విధాలాగా అండగా ఉంటుందని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు.గురువారం ఆయన పెళ్ళకూరు మండలంలోని చిల్లకూరు పిఏసిఎస్ గోదాము ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో రైతులకు అవసరమైన యూరియాను కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలియజేశారు.మూడు విడతలుగా రైతులకు యూరియా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు యూరియా కూపన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు పిఎసిఎస్ చైర్మన్ కె.వి నాయుడు,ఏఎంసీ డైరెక్టర్ బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయకులు మీరం పెంచలయ్య, కోగిలి వాసు,ప్రభు,రత్నయ్య నరసింహులు,సాయి పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## నాగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా పరిశీలిస్తున్న దేవాలయం చైర్మన్ ఆదినారాయణ రెడ్డి





పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలో నాగేశ్వరస్వామి దేవాలయం లో గురువారం కోటి సోమవారం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆదినారాయణ రెడ్డి మరియు ట్రస్ట్ సభ్యులు ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు కావాలల్సిన సౌకర్యాలు కల్పించారు

# తాడేపల్లి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు వై సి పి ఇంచార్జి. చుండూరి రవి బాబు



తాడేపల్లి అక్టోబర్ 30.పల్నాటి సాక్షి మెంథా తుఫాను నేపథ్యంలో వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జగన్మోహన్ రెడ్డిని ప్రత్యేకంగా కలిసిన ఒంగోలు అసంబ్లీ ఇంచార్జ్ చుండూరి రవి బాబు. ఈ సమావేశంలో తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన చుండూరి రవి బాబును హృదయ పూర్వకంగా అభినందించారు .

# శివరాజ్ నగర్ అంగన్ వాడి కేంద్రాల అష్ట కష్టాలు.

- మురికి కూపం లా అంగన్ వాడి కేంద్రం పరిసరాలు.
- పట్టించుకోని సంబంధిత అధికారులు. మురుగు కాలువలు పై కట్టడాలు.



దర్శి అక్టోబర్ 30.పల్నాటి సాక్షి చుట్టుపక్కల నీరు మొత్తం దిగువ భాగంలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల వైపు.వ్యాధులు సోకుతాయని తల్లిదండ్రుల ఆందోళన. పరిసరాలను శుభ్రం చేస్తే కాని కేంద్రానికి వస్తాము అంటున్న గర్భిణీ బాలింత స్త్రీలు.నేటి సౌకర్యం లేక ఇబ్బందులు.అగమ్య గోచారంలో అంగన్ వాడి సిబ్బంది.ప్రకాశం జిల్లా దర్శి మండలం దర్శి నగర పంచాయతీ పరిధిలోని శివరాజ్ నగరం లో 2 మరియు 3 అంగన్ వాడి కేంద్రాలు కలవు.ఇటీవల కురిసిన వర్షాలకు పల్లపు ప్రాంతంలో ఉన్నటువంటి నీరు మొత్తం కూడా క్రింద భాగంలో ఉన్నటువంటి అంగన్ వాడి కేంద్రాల వైపు రావటంతో అంగన్వాడి కేంద్రాల పరిసరాలు మొత్తం మురికి కుపంల తయారయ్యాయి. చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు వారి ఇళ్లల్లోకి వస్తున్న నీటిని అంగన్ వాడి కేంద్రాల వైపు మళ్ళించటం జరిగింది. దీంతో నీటిమయంగా అంగన్ వాడి వాడి కేంద్రాలు తయారయ్యాయి. చంటి బిడ్డలను కేంద్రాలకు పంపించేందుకు వారి తల్లిదండ్రులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా వర్షాలు కురవడంతో పాటు విషపురుగులు తిరుగుచుండటంతో పిల్లల్ని కేంద్రాలకు పంపించేందుకు తల్లిదండ్రులు భయపడుతున్నారు. చుట్టుపక్కల చెత్తాచెదారం పేరు కానీ ఉండటంతో చిన్నపిల్లలకు వ్యాధులు సంభవిస్తాయని తల్లిదండ్రులు వారి భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సైడ్ కాలవ కోసం తీసినటువంటి కాలువలను కొంతమంది ఆక్రమించుకొని మూసివేయడంతో ఇండ్లలో నుంచి వచ్చేటటువంటి మురుగు నీరు మొత్తం కూడా అంగన్వాడి కేంద్రాల వద్దకు వచ్చి చేరు తున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తుంది. దయచేసి అంగన్ వాడి కేంద్రాల వద్ద సంబంధిత అధికారులు శుభ్రం చేసి అక్కడ చెత్తాచెదారం వేయకుండా పిల్లలకి అంటు రోగాలు సోకకుండా చర్యలు తీసుకోవాలని అంగనవాడి కేంద్రాల పరిధిలోని గర్భిణీ మరియు బాలింత స్త్రీలు చిన్నపిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ నగర్ అంగన్ వాడి 3 వ కేంద్రం నకు చెందిన కార్యకర్త పుప్పాల బాలమ్మ మాట్లాడుతూ గత సంవత్సరాలుగా పిల్లలకు తాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని. అలాగే మురుగునీరు కాలువలోని నీరంతా మా స్కూల్ ప్రాంగణంలోనే ఉంటుండటంతో పిల్లలకు ఎక్కడ అంటురోగాలు సోకుతాయని తల్లిదండ్రులు భయపడుతున్నారు. స్కూలు పక్కనే డంపింగ్ యార్డ్. మరియు చెత్త చెదారం వేస్తుండటంతో వ్యాధులు వస్తాయని గర్భిణి బాలింత స్త్రీలు భయపడి స్కూలుకు రావడం లేదు. దయచేసి ప్రభుత్వ అధికారులు మా యొక్క సమస్యలను గమనించి సత్వరమే న్యాయం చేయాలని పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్కూలుకు వచ్చే విధంగా పరిసరాలను శుభ్రం చేయాలని ప్రభుత్వాన్నిఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఆయాలు కవలకుంట్ల సరిత. అచ్చమ్మ. పలువురు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని బయటకు పంపుతున్న సర్పంచ్, మరియు అధికారులు.




పల్నాటి సాక్షి నిజాంపట్నం. నిజాంపట్నం మండలంలోని అడవులదీవి పంచాయతీ పరిధిలో గల గ్రామాలు తుఫాన్ ప్రభావితంతో కురిసిన భారీ వర్షం లకు అడవులదీవి పంచాయతీలోని గ్రామాలలో ఉన్న సిసి రోడ్లు డొంకలు నీటితో ముంపుకు గురయ్యాయి. ఈ ప్రభావంతో గ్రామాల్లో ఉన్న ప్రజలు అసౌకర్యాలకు గురయ్యారు. ప్రజల యొక్క సౌకర్యార్థం ఇబ్బందిగా మారడంతో గత రెండు మూడు రోజులుగా అడవులదీవి గ్రామంలో స్థానిక సర్పంచ్ మరియు రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు సొంటి శ్రీనివాసరావు, మరియు కార్యదర్శి షేక్ సిరాజుద్దీన్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రొక్లైన్ సహాయంతో గురువారం విద్యుత్ సబ్స్టేషన్ రహదారి, మరియు జిల్లా పరిషత్ పాఠశాల, గుణం తిప్ప రహదారులు ,పల్లెపాలెం రోడ్లు పై నిలిచిన వర్షపు నీటిని మరియు పిచ్చి ముళ్ళ చెట్లను తొలగిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా తన వంతు బాధ్యతగా సేవ చేస్తున్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ ఇబ్బంది వచ్చిన వారికి అందుబాటులో ఉంటూ వారి సేవలో నిరంతరము తరించటమే నా బాధ్యత అని అడవుల పంచాయతీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు మన పూర్వకంగా తెలియజేస్తున్నారు. వారికి ఆయా గ్రామాల ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# ఒమ్మంగిలో తుఫాన్ బాధితులకు అండగా ముదునూరి మురళీ కృష్ణంరాజు

- బాధితులకు సాయంగా రూ. 10 వేలు,25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు



ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఇళ్లు కూలి నిరాశ్రయులైన వారిని కూటమి ప్రభుత్వం సత్వరమే ఆదుకోవాలని వైసీపీ నరసాపురం పార్లమెంటు పరిశీలికుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నరసాపురం ఇల్లు కూలిపోయిన పలు బాధితుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రచారానికే పరిమితం కాకుండా బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముదునూరి డిమాండ్ చేశారు.చేతికొచ్చిన పంట నేల పాలవ్వడంతో అభాగ్యులైన రైతులను ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అరకొరగా కాకుండా అన్నదాత సుఖీభవ నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేసి ఇటువంటి ఆపత్కాల పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్,వైసీపీ నాయకులు సింద్రిపు భాస్కరరావు,నానిపల్లి చంటి,గంటా గంగబాబు,కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు,యువ నాయకుడు యాళ్ల ఏసుబాబుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి.



పల్నాటి సాక్షి నిజాంపట్నం ( అక్టోబర్ 30) నిజాంపట్నం మండలంలోని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో గల చెరువులు పూర్తిగా నీట మునిగిపోయాయి అని . కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ..ఇన్చార్జి కోపనాతి నాగబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో రేపల్లె నియోజకవర్గం లోని నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామంలో సుమారు 400 నుండి 500 మంది రైతులు వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా దెబ్బతిని కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం మరియు మత్యశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ కోపనాతి నాగబాబు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాను ప్రభావంతో 100 నుండి 150 ఎకరాల్లో వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా నీట మునిగి కోట్లాది రూపాయల్లో నష్టం వాటిల్లిందని, ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. అంతే కాకుండా తీర ప్రాంతంలో ముఖ్యంగా కొత్తపాలెంలో రైతులు వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా నీట మునిగాయని జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్యశాఖ అధికారులు వెంటనే ఈ ప్రాంతాన్ని సందర్శించి చెరువులను పరిశీలించి ఒక అంచనా తయారుచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అన్నారు. పూర్తిగా నష్టపోయిన రైతులను ఆక్వా పరిశ్రమను ఆదుకోవాలని తుఫాను వలన పూర్తిగా ఆక్వా చెరువులు నీటిలో మునిగి దెబ్బ తినటం వలన రైతులు కోలు కోలేని పరిస్థితిలో ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నా రత్న బాబు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ ఆక్వా రైతులు అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు..

# కాకినాడ అపోలో హాస్పటల్ లో బ్రెయిన్ స్ట్రోక్ అవేర్నెస్ పై అవగాహన సదస్సు




కాకినాడ , పల్నాటి సాక్షి :- కాకినాడ అపోలో హాస్పిటల్ లో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా గురువారం బ్రెయిన్ స్ట్రోక్ అవేర్ నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ కాంద్రేగుల శివరాం గాంధీ , ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా డాక్టర్ కాంద్రేగుల శివరాం గాంధీ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ కోసం ప్రజలందరికి అవగాహన కల్పించారు . ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఎలా గుర్తించాలి , జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి , అసలు స్ట్రోక్ అంటే ఏమిటీ దాని లక్షణాలు ఎలా ఉంటాయి అనే వాటిపై అవగాహన కల్పిస్తూ , నియంత్రనా చర్యలు కోసం సూచనలు ఇవ్వడం జరిగింది . అలాగే బి ఈ , ఎఫ్ ఏ ఎస్ టి కోసం చెబుతూ బి అంటే బ్యాలన్స్ - అకస్మాత్తుగా సక్రమంగా నిలబడలేక పోవడం ,కష్టంగా నడవడం . ఈ అంటే ఐస్ - కళ్ళు :- అకస్మాత్తుగా చూపు మారిపోవడం. ఎఫ్ అంటే ఫేస్ - ముఖము :- నవ్వే టప్పుడు ముఖము లో తేడా కనిపించడం. ఏ అంటే ఆర్మ్ :- ఒక వైపు చేయి , కాలు లాగడం ( పక్ష వాతం ) ఎస్ అంటే స్పీచ్ :- సరిగ్గా చదవ లేక పోవడం. టి అంటే టైమ్ :- ఈ లక్షణాలు కలిగిన వారు వెంటనే నాలుగు గంటలు లోపు సంబంధిత ఆసుపత్రికి చేరుకోవాలి. ఇవి ముందుగా అందరూ తెలుసుకోవలసిన లక్షణాలు అని చెప్పారు . అంతేకాకుండా ప్రజలందరూ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని బీపీ షుగర్ థైరాయిడ్ ఒబిసిటీ ఉన్నవాళ్లు నియంత్రణలో పెట్టుకుంటే ఇలాంటి బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని వివరించారు, ఎవరైతే ఈ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి మొదటి నాలుగు గంటల లోపు వచ్చి న్యూరో ఫిజీషియన్ కన్సల్టేషన్ తీసుకుంటారో వాళ్లని పక్షవాతం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. ఏదైతే క్యాన్సర్ అవేర్నెస్ కోసం మన గవర్నమెంట్ సినిమా థియేటర్లో ఏ విధంగా అయితే అవేర్నెస్ కల్పిస్తున్నారు అలాగే ఈ బ్రెయిన్ స్ట్రోక్ కోసం కూడా గవర్నమెంట్ ముందుకు వచ్చి ప్రజలందరికీ అవేర్నెస్ కల్పిస్తే చాలా వరకు ఈ బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకుండా మనం కాపాడుకోవచ్చునని సూచించారు . ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు ముందుగా దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి వెళ్లి న్యూరో ఫిజిషియన్ కన్సల్టేషన్ చేయడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ ని అరికట్టవచ్చు , ఒకవేళ ఆది గనక ఆలస్యం జరగడం వల్ల బ్రెయిన్ స్ట్రోక్ తోనే కాకుండా బ్రెయిన్ హేమర్హాజిక్ కు దారి తీయవచ్చు అని అన్నారు . ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ మేనేజ్మెంట్ ప్రజలందరికీ అపోలో హాస్పిటల్స్ లో ప్రతి రోజు ఇరవై నాలుగు గంటలు మా డాక్టర్స్ అందుబాటులో ఉంటారని , ఆదివారం కూడా ఓపి చూడబడుతుందని ప్రజలందరూ ఈ బ్రెయిన్ స్ట్రోక్ గురించి అవేర్నెస్ తెలుసుకుని ముందు జాగ్రత్తలు తీసుకుని సరైన టైంలో వైద్యం వైద్యుని సంప్రదించి ఈ బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడకూడదని మేనేజ్మెంట్ తరపున యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు , డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మనీషారోన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ సి ఓ ఓ డాక్టర్ రెడ్డప్ప రెడ్డి, యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు .

# ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

## కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ..ఇన్చార్జి కోపనాతి నాగబాబు.



రేపల్లె, పల్నాటి సాక్షి (అక్టోబర్ 30): తుఫాను ప్రభావంతో రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామంలో సుమారు 400 నుండి 500 మంది రైతులు వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా దెబ్బతిని లక్షల నుండి కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వం మత్యశాఖ అధికారులు వెంటనే స్పందించి ఆక్వా రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ కోపనాతి నాగబాబు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాను ప్రభావంతో 100 నుండి 150 ఎకరాల్లో వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా నీట మునిగి కోట్లాది రూపాయల్లో నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో ముఖ్యంగా కొత్తపాలెంలో రైతులు వేసిన ఆక్వా చెరువులు పూర్తిగా నీట మునిగాయని జిల్లా కలెక్టర్ జిల్లా మత్స్యశాఖ అధికారులు వెంటనే ఈ ప్రాంతంలో సందర్శించి చెరువులు పరిశీలించి ఒక అంచనా తయారుచేయాలని కోరారు. పూర్తిగా నష్టపోయిన రైతులను ఆక్వా పరిశ్రమను ఆదుకోవాలని తుఫాను వలన పూర్తిగా ఆక్వా చెరువులు నీటిలో మునిగి దెబ్బ తినటం వలన రైతులు కోలుకొని పరిస్థితిలో ఉన్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నా రత్న బాబు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ ఆక్వా రైతులు అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన ప్రజా ప్రతినిధులు..



చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 30, మెంథా తుఫాన్ ప్రభావం వలన ఎటువంటి ప్రాణనష్టం సంభవించకుండా, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన సమర్థవంతమైన విధుల పట్ల, చెట్లు, కరెంట్ పోల్లు, హోర్డింగులు విరిగి పడిన సమాచారం తెలిసిన వెంటనే స్పందించి 20 నుండి 30 నిమిషాల లోపులో వాటిని పోలీస్ అధికారులు, సిబ్బంది తొలగించి ప్రజలకు, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా వ్యవహరించిన విధానం, వేగంగా స్పందించి ప్రమాదాలకు గురైన 24 మందిని రక్షించిన తీరు పట్ల బాపట్ల జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, సమాచార, పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య, తదితర ప్రజా ప్రతినిధులు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించిన తీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు.

## చిన్నగంజాం, ఇంకొల్లు మండలాల్లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన..





చిన్నగంజాం పల్నాటి సాక్షి అక్టోబర్ 30, తుఫాను ప్రభావిత ప్రాంతాలైన చిన్నగంజాం , ఇంకొల్లు మండలాల్లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. సమస్యలు తెలుసుకుంటూ అధైర్య పడవద్దు నేనున్నానంటూ ప్రజలకు రైతులకు భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగానికి ఆదేశాలిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం నివేదికలను త్వరితగతిన రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క రైతుకు కూడా నష్టం కలగకూడదని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజా సంక్షేమానికి శ్రేయస్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కడవకుదురు గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను ఎమ్మెల్యే ఏలూరి స్వయంగా పరిశీలించారు. అనంతరం వరదల నేపథ్యంలో మృతి చెందిన కోళ్లను పరిశీలించారు. చింత గుంపుల, గొనసపూడి, భీమవరం గ్రామాలలో నీట మునిగిన పంటలను పరిశీలించారు. రాజు బంగారు పాలెం ( ఆర్.బి ఛానల్) గండ్లు కూర్చొని పూడ్చాలని డి ఈ ప్రసాద్ ను ఆదేశించారు. రొంపేరు వరద నీరు గ్రామంలోకి రాకుండా షట్టర్లు ఏర్పాటు చేయాలని డిఈ సుబ్బారావును ఆదేశించారు. వరద కాలువల మరమ్మత్తులకు మంజూరైన పనులు తక్షణమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గోనసపూడి కోమ్మూరు కెనాల్ నుంచి ఆప్పేరుకు లాకులు ఏర్పాటు చేయాలి. అలాగే గొనసపూడి వద్ద కే డబ్ల్యు డి గండ్లు పూడ్చాలని ఆదేశించారు.అనంతరం ఇంకొల్లు మండలం కొనికి బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని స్థానికులు అడిగి తెలుసుకున్నారు.దుద్దుకూరు గ్రామంలో లో లెవెల్ బ్రిడ్జిని పరిశీలించారు. వరదలకు కూలిన వందేళ్ళ రావి చెట్టును పరిశీలించారు. అనంతరం ఊర చెరువు గండిని పరిశీలించి తక్షణమే కట్ట వేయాలని అధికారులను ఆదేశించారు.

## మొంథా తుఫాన్ ప్రభావితులకు చీరాల రోటరీ క్లబ్ సేవా కార్యక్రమం..





చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 30,చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మొంథా తుపాను ప్రభావితులకు సహాయంగా ఆహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చీరాల రోశయ్య కాలనీలోని యానాది సంఘం వద్ద 160 మందికి ఆహార పొట్లాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, బి. హేమంత్ కుమార్, డా. బాబూరావు, దోగుపర్తి వెంకట సురేష్, గుద్దంటి రమేష్, తెల్లాబాటి వెంకటేశ్వర్లు తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయం చేయడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు

## చీరాలలో శ్రీ వరసిద్ధి వినాయక ఫర్నిచర్స్ ఎమ్మెల్యే కొండయ్య చేతుల మీదగా ప్రారంభం..





చీరాల పల్నాటిసాక్షి అక్టోబర్ 30, చీరాల పట్టణంలో శ్రీ వరసిద్ధి వినాయక ఫర్నిచర్స్ నూతన షోరూమ్ గురువారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ, చీరాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్‌ను అతి తక్కువ ధరల్లో అందించే ప్రయత్నం శ్రీ వరసిద్ధి వినాయక ఫర్నిచర్స్ ద్వారా జరుగుతుందన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటు ధరల్లో ఆధునిక ఫర్నిచర్ సౌకర్యం లభించడం ఆనందకరమని తెలిపారు. శ్రీ వరసిద్ధి వినాయక ఫర్నిచర్స్ ప్రొప్రైటర్ దోగుపర్తి వెంకట సురేష్ మాట్లాడుతూ, చీరాల మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ నాణ్యతతో ఇంటి అవసరాల ఫర్నిచర్ ౦ మంచాలు, కుర్చీలు, డైనింగ్ టేబుల్స్, బీరువాలు, డ్రెస్సింగ్ టేబుల్స్, సోఫాలు, పరుపులు, పిల్లోస్, ఆఫీస్ కుర్చీలు వంటి అన్ని రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు..

- ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్..
- పోలీసులు విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు స్వయంగా వివరించిన ఎస్పీ..
- ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే ముఖ్య ఉద్దేశం..
- ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుంది..
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్





బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 30, ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించడమే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా అక్టోబర్ 30 గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, వాటి పనితీరు, సాంకేతిక సాధనాలను గురించి, వేలిముద్రలు సేకరించే పరికరాలు వాటి ఉపయోగాల గురించి ఎస్పీ స్వయంగా విద్యార్థులకు వివరించారు. “ఓపెన్ హౌస్” కార్యక్రమాన్ని వీక్షించడానికి బాపట్ల జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు విఐపీ బందోబస్తుల్లో, ప్రధానమైన కార్యాలయాల్లో తనిఖీకి ఉపయోగించే పరికరాలు, పోలీసులు సంభాషించుకోవడానికి ఉపయోగించే మ్యాన్ ప్యాక్ సెట్ల గురించి, నేర పరిశోధనలో ఉపయోగించే పోలీస్ జాగిలాల బృందాల గురించి, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఉండే బాడీ వోర్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాల గురించి, డ్రోన్ కెమెరాలు, డ్రోన్‌ల గురించి, శక్తి బృందాల పనితీరు, సైబర్ నేరాల గురించి, వన్ స్టాప్ సెంటర్ పనితీరు, పోలీస్ అధికారుల ర్యాంకులు వారు నిర్వహించే విధుల గురించి, సమాజంలో పోలీస్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సంస్మరణ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 21న నిర్వహించిన స్మృతి పరేడ్, పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం, వారిని గౌరవించి సన్మానించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలీస్ కుటుంబాల పిల్లలకు, పోలీస్ సిబ్బందికి కూడా వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. వీటితో పాటు మారథాన్, వాక్‌థాన్ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. అక్టోబర్ 31న శుక్రవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలను, జిల్లా ప్రజలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, యువతను భాగస్వామ్యం చేసి చట్టాలపై, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిర్వహించే విధులు ఏ విధంగా ఉంటాయి, పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరు, ముఖ్యమైన వీఐపీ బందోబస్తుల్లో పోలీస్ శాఖ నిర్వహించే విధులు, మహిళలకు సేవలు అందించేందుకు శక్తి బృందాలు నిర్వహించే విధులు, సాంకేతిక విభాగం పనితీరు, డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల ఉపయోగాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాలు ఏ విధంగా పనిచేస్తాయి, వాటిని ఉపయోగించి ఇంటిలోకి ప్రవేశించిన వారిని ఎలా పట్టుకుంటారు వంటి విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ అహ్మద్ జానీ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కోటి దిపోత్సవం,సహస్ర లింగార్చన విజయవంతం చేయండి- వెలుగుల నాని



ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): కాకినాడ జిల్లా ప్రతిపాడులో డిసిసిబి బ్యాంకు సమీపంలో గురుభవాని పత్రి రమణ ఆధ్వర్యంలో నవంబర్ 3,సోమవారం జరగబోయే కోటి దిపోత్సవం,సహస్ర లింగార్చన కార్యక్రమాలను హిందూ భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని కోరారు. ఈ సందర్భంగా నాని కోటి దీపోత్సవ కమిటీతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో ఎక్కడా జరిగిన విధంగా జరుగుతున్న ఈ మహా యజ్ఞంలో మాలాధారణ భక్తులతో పాటు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్తీక దామోదరుని ఆశీస్సులు పొందాలన్నారు.వేద మంత్రాల నడుమ జరిగే ఈ పుణ్య కార్యక్రమానికి కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో గానాల గంగాధర్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు అండగా మేమున్నాం. కొత్తపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పాతబత్తుల శ్రీనివాస్.



గోకవరం/పల్నాడు సాక్షి ప్రతినిధి. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో రైతన్నలకు అండగా మేమున్నామంటూ కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోత బత్తుల శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తోట బాబి, శ్రీ వేణుగోపాల వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ డైరెక్టర్ ఈదిబల్లి కొండబాబు,తుఫానుకు పంట నష్టపోయిన రైతన్నలను పరామర్శించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పాత బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, గోకవరం మాజీ ఎంపీపీ, కొత్తపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జనపరెడ్డి సుబ్బారావు ఆదేశాల మేరకు కొత్తపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వరి పంట పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే రైతన్నలు ఎవరు అధైర్య పడవద్దని. రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం మండల అధికారులు గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ మీ వెన్నంటే ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల విషయంలో ఉదారత చాటుకున్న కోటా రహీం రెడ్డి.





బాపట్ల పల్నాటి సాక్షి(అక్టోబర్ – 30): బాపట్ల మండలం పోతిరాజు కొత్తపాలెం గ్రామంలోని మొంథా తుఫాను కారణంగా వికలాంగుల కాలనీలో నివసిస్తున్న వారికి ఆహారం అందక ఇబ్బంది కలుగుతుందనే సమాచారం అందుకున్న కోట రహీం రెడ్డి వెంటనే స్పందించి ఆయన 110 మందికి భోజనాన్ని అందించారు. అలాగే అక్కడి ప్రజలకు తుఫాన్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆరోగ్య నియమాలు, శుభ్రతపై సూచనలు చేశారు. కాలనీ వాసులందరూ కోట రహీంరెడ్డి గారిని ఆప్యాయంగా పలకరించి కృతజ్ఞతలు తెలిపారు.

# తుఫాన్ బాధితులకు బాసటగా గొట్టిపాటి లక్ష్మి
## మూడవరోజు ఊరూరా సాగిన సహాయక చర్యలు





దర్శి అక్టోబర్ 30.పల్నాటి సాక్షి ముండ్లమూరు నుండి తమ్మలూరు రోడ్ లోని చిలకలేరు వాగు దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఈ కార్యక్రమం లో మండల వివిధ శాఖల అధికారులు, ముండ్లమూరు మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ముండ్లమూరు మండలం లోనిటిడిపి సీనియర్ నాయకులు, నీటిసంగం అధ్యక్షులు, క్లస్టర్లు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూనిట్/బూత్ ఇంచార్జి లు, కూటమి శ్రేణులు ఉన్నారు.

# తుఫాను మూలంగా రైతు కళ్ళల్లో కన్నీళ్లే మిగిలాయి
## మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి



పల్నాటి సాక్షి పిడుగురాళ్ళ: పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామం నందు బుధవారం మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా గ్రామం లో తుఫాన్ వల్ల నష్ట పోయిన ప్రత్తి, మిరప, వరి పొలాలను నాయకుల తో కలసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. తుఫాను మూలంగా రైతుల కళ్ళల్లోకన్నీళ్లుమిగిలాయన్నారు. పంట పండి పంట చేతికి వచ్చే సమయంలో ఈ దురదృష్టకర సంఘటన జరగటం బాధాకరమన్నారు. ఇప్పుడు ఏమి చేయాలి, మాకు దిక్కెవరు, ఏ దేవుడు వచ్చి కాపాడతాడు అంటూ దుఃఖసాగరంలో రైతులు మునిగారు. గత ఎడాది పంటలు బాగా పండినప్పటికీ సరైన గిట్టుబాట్లు ధరలు లేవు అన్నారు. ఈ సంవత్సరం ఈ సంవత్సరం పంటలు బాగా పండి అప్పులు తీరుతాయి అనుకున్న తరుణంలో తుఫాన్ రావటం బాధాకరం అన్నారు. ఇప్పటివరకు ఒక్క టీడీపీ నాయకలు కూడా పంట పొలాలలో తిరిగిన పాపాన పోలేదన్నారు. రైతులు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. టీడీపీ కి ఓట్లు వేసి గెలిపించడమే నేరమా అంటూ ఆయనధ్వజమెత్తారు. ఓడిన వైసీపీ నాయకులు క్షేత్రస్థాయిలో పంట పొలాల్లో తిరుగుతున్నారని, గెలిచిన టిడిపి నాయకులు మాత్రమే ఏసీ రూములలో కూర్చుంటున్నారని ఆరోపించారు. గుత్తికొండ జూలకల్లు గ్రామాల్లో ఒక్కో రైతు ఎకరాకు 20 నుంచి 30 వేల రూపాయలు దాకా నష్టపోయామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా వైసీపీ నాయకుల మీద కోపం ఉంటే సరే తుఫాను వల్ల.. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోమని చంద్రబాబు నాయుడు ను అభ్యర్థిస్తున్నాం అన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పంట పొలాలను సందర్శించి నష్టపరిహారం అందించాలని చంద్రబాబునాయుడుని, స్థానిక శాసనసభ్యుల్ని అర్థిస్తున్నామన్నారు. రైతు భరోసా కు పేరుమార్చి ఇప్పటివరకు రూ. 5000 మాత్రమేఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. ఏ గ్రామంలోనైనా రైతులకు అన్యాయం జరిగినట్లయితే మీ బిడ్డ మహేష్ రెడ్డి మీ కొరకు నిలబడి సచివాలయాలను ముట్టడిస్తాం, రైతులుకి అన్యాయం జరిగినట్లయితే కోర్టుకు , రోడ్ లేకటానికైనా వైసీపీ సిద్ధంగా ఉ ందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్న మాట నిలబెట్టుకొని రూ. 35 వేల రూపాయల అన్నదాత సుఖీ సుఖీభవ నిధులు తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు.

# సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్
## మీటింగ్ పొన్నాంగూరు గ్రామంలో నిర్వహణ




పల్నాటి సాక్షి: కుప్పం చిత్తూరు జిల్లా, మల్లానూరు మండలం పరిధిలోని పొన్నం గురు గ్రామంలోని ఎస్సీ కాలనీలో, నేడు సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల సూచనల మేరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కుప్పం మండల తహసీల్దార్ చిట్టి బాబు అధ్యక్షతన హాజరై,ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ,సామాజిక సమానత్వం,మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరణాత్మకంగా మాట్లాడారు. తహసీల్దార్ గారు మాట్లాడుతూ, “ఎస్సీ, ఎస్టీ సమాజం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ఈ పథకాలను సమర్థవంతంగా అందిపుచ్చుకోవడానికి ప్రతి ఒక్కరు అవగాహనతో ఉ ండాలి.సామాజిక వివక్ష, హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు వెంటనే అధికారులకు తెలియజేయాలి,”అని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడిన దళిత నాయకులు అన్నాదొరై అధ్యక్షులు కలై సిల్వం ఎస్సీ సెల్ యూత్ ప్రెసిడెంట్ సుధాకర్ ఎస్సీ సెల్ పంచాయతీ అధ్యక్షురాలు ధనలక్ష్మి ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ పాల్గొన్నారు......

# ఓజిలి పోలీస్ స్టేషన్లో అమరవీరుల వారోత్సవాలు








పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఓజిలి పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆదేశాలతో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు అధ్వర్యంలో ఓజిలి ఎస్సై కుర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు సహకారంతో సుమారు 100 మంది పైచిలుకు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి పోలీస్ వారి సేవలు మెచ్చి ఎంతోమంది యువకులు నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలో ఓజిలి, దొరవారిసత్రం, పెళ్లకూరు మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.పోలీస్ అమరవీరుల త్యాగ ఫలం చాలా గొప్పది. ఈరోజులలో భారత స్వతంత్ర దేశంలో పోలీస్ శాఖ పాత్ర గణనీయం పోలీస్ కి పండగ లేదు పబ్బం లేదు ప్రజల ధనమాన ప్రాణాలను కాపాడడం కోసం తన ప్రాణాన్ని పణంగా పెట్టే ఒకే ఒక వ్యక్తి పోలీస్. విధి నిర్వహణలో ఎంతోమంది పోలీస్ అధికారులు ప్రాణాలు అర్పించారు. అలాంటి మన రక్షక బట్టుల కోసం ఒక రక్త దానం ఏమిటి ఎంత చేసినా వాళ్ల రుణం తీర్చుకోలేము ఎండైనా వానైనా కఠోరంగ ప్రజల శాంతి భద్రతల కోసం తన కుటుంబానికి దూరంగా ఉండే శక్తి ఈ పోలీస్. అటువంటి పోలీసు కోసం రక్తదానం ఇవ్వడానికి స్వచ్ఛందంగా ఎందరో యువకులు ముందుకు వచ్చి వాళ్ళ సేవకు చిన్నపాటి ప్రతిఫలంగా రక్త దానం ఇవ్వడం ఎంతో సంతోషకరం. ఇలాంటి మహోన్నత కార్యక్రమం ఓజిలి ఎస్సై కూర్ర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓజిలి పోలీస్ స్టేషన్ నందు జరగడం అది ముఖ్యంగా నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, నాయుడుపేటరూరల్ సిఐ సంగమేశ్వర రావు మెచ్చుకునేలా రక్తదాన శిబిరం నిర్వహించడంతో నాయుడుపేట రూరల్ సర్కిల్ పరిధిలో పోలీసులు ఘన విజయం సాధించారు. అందుకు ఓజలి ఎస్సై కూర్ర శ్రీకాంత్ కు దొరవారి సత్రం ఎస్సై అజయ్ కుమార్, పెళ్లకూరు ఎస్సై నాగరాజు పూర్తి సహకారంతో పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఓజిలి పోలీసులు ఘనంగా నిర్వహించారు.

# అంజూరు సుబ్రహ్మణ్యంకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి



పల్నాటి సాక్షి / సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని ఆంధ్రప్రభ రిపోర్టర్ అంజూరు సురేష్ తండ్రి అంజూరు సుబ్రహ్మణ్యం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి స్వర్గస్తులైనారు ఈ సమాచారం తెలుసుకున్న మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటిహొసంజీవయ్య వారి నివాసం వద్దకు చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు సంజీవయ్య వెంట నివాళులర్పించిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మీజూరు రామకృష్ణారెడ్డి, అద్దూరు రవి హొతదితరులు సంతాపం తెలియజేశారు

# మండల టి డి పి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి ఆధ్వర్యంలో తుఫాన్
## కారణంగా నీటిలో మునిగిన పంట పొలాలను పరిశీలించిన కూటమి నాయకులు



కాజులూరు , పల్నాటి సాక్షి :- స్థానిక ఎమ్ ఎల్ ఏ , రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు గురువారం మండల టి డి పి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి ( డాక్టర్ బాబు ) ఆధ్వర్యంలో తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలను కూటమి నాయకులు పరిశీలించారు . మండలం లోని పల్లిపాలెం , నామవానిపాలెం , పెదలంక , దుగ్గ దూరు ,కుయ్యేరు ,చేదు వాడ , తిప్పరాజు పాలెం గ్రామాలలో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు . ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దు , ఆందోళన చెందవద్దు . మన మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు నష్టపోయిన వరి పంట పొలాలను పరిశీలించడానికి వచ్చాము . ఈ పరిస్థితి మంత్రిసుభాష్ కి వివరిస్తాము . అర్హులైన లబ్ధిదారులు అందరికి న్యాయం జరుగుతుంది. పల్లిపాలెం లో రెండు ఇల్లులు , దుగ్గ దూరు లో రెండు ఇల్లులు పూర్తిగా దెబ్బతిన్నాయి .వీటిని కూడా మంత్రి సుభాష్ దృష్టిలో పెడుతున్నట్లు బాధితులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో మేడిశెట్టి పెద్ద , రెడ్డి శేషారావు , డి సి చైర్మన్ విజయ గోపాల రాజు , బొండా వెంకన్న ,గుబ్బల నాగరాజు , రాయుడు కొండ , కాలా నరసింహం మూర్తి , రాయుడు ఆదినారాయణ ,కాదా బుజ్జి , కుడుపూడి గోవింద రాజులు , నిమ్మకాయల రాంబాబు , నడుంపల్లి సుబ్బరాజు , నడుంపల్లి రామరాజు , కలవల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# దెబ్బతిన్న పంట పరిశీలించి ఆదుకుంటామని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ




ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): ప్రత్తిపాడు నియోజకవర్గంలో పంట దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు.తుఫాన్ ప్రభావంతో ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరం,పెద్దిపాలెం గ్రామాల్లో భారీ ఈదురుగాలులు,వర్షాల కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.రైతుల పంటనష్టాలను ఏవో జోకా అమృతతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ గురువారం పరిశీలించారు.ప్రత్తి,వరి పంటలతో పాటు అరటి,బొప్పాయి,ఆకుకూరలు,కూరగాయల పంటలు కూడా నష్టపోయిన పరిస్థితిని ఎమ్మెల్యే పరిశీలించి,స్థానిక రైతులు,వ్యవసాయ శాఖ నుండి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ ప్రభావానికి గురైన ప్రాంతాల్లో పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేయాలని అధికారులకు సూచించామని తెలిపారు.ప్రాథమికంగా చాలా రకాల పంటలు నష్టపోయిన విషయం గమనించామని,పూర్తి నివేదిక అందిన వెంటనే రైతుల నష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సత్యప్రభ హామీ ఇచ్చారు.తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సత్యంశెట్టి సీతారామ్,బొల్లు వెంకటేశ్వరరావు,బొండాడ నారాయుడు,గొంప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## సరైన పద్ధతి కాదు..

బాలీవుడ్‌లో దర్శకుడు నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. 'రామాయణ' పేరుతో రెండు పార్టులుగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. నిమిత్ మల్హోత్ర రూ.4000 కోట్లతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఇందులో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్‌ను హీరోగా ఎంపిక చేయడంలో మొదటి నుంచీ ట్రోల్స్ వస్తున్నాయి. దీనిపై తాజాగా ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గి వాసుదేవ్ మాట్లాడారు. చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రాకు సద్గురు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఈ వివాదంపై స్పందించారు. %'ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఓ యజ్ఞంలా పని చేస్తున్న సినిమాపై అలా నెగటివ్‌గా ట్రోల్ చేయడం తప్పు. గత చిత్రాల్లో రణ్‌బీర్ ఏవేవో పాత్రలు చేశాడు.. ఇప్పుడు రాముడిగా నటించడానికి వీల్లేదనడం అన్యాయమైన




అవుతుంది. భవిష్యత్తులో రాముడి పాత్ర చేయాల్సి వస్తుందని అతడికి ముందుగా తెలియదు కదా.. రేపు ఇంకో సినిమాలో రావణుడిగా నటించవచ్చు.. అప్పుడూ అలాగే ట్రోల్స్ చేస్తారా? అలా చేయడం సరైన పద్ధతి కాదు" అని అన్నారు. అలాగే రావణుడిగా కనిపించనున్న యశ్ ఎంతో అందమైన, తెలివైన వ్యక్తి అని సద్గురు కొనియాడారు. 'రామాయణ'లో బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ కూడా నటిస్తున్నారు. ఈ సినిమాకు ఆయన తీసుకునే పారితోషికం మొత్తాన్ని క్యాన్సర్ బాధిత పిల్లల చికిత్స కోసం విరాళంగా ఇవ్వబోతున్నటు తాజాగా ఆయన వెల్లడించారు. ఈ చిత్రం చేయడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పిన ఆయన 'రామాయణ'తో భారతీయ చిత్ర పరిశ్రమకు అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని చెప్పారు. ఇప్పటికే మొదటి భాగం షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని సమాచారం. ఇందులో హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండో పార్టు 2027 దీపావళికి విడుదల కానున్నాయి.


## అతను.. టార్గెట్ చేశాడు! చర్యలు తీసుకోండి




సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ హీరో చిరంజీవి బుధవారం మరోసారి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. తనపై అభ్యంతకర పోస్టులు పెడుతూ, దుర్భాషలాడుతున్న కొన్ని ఎక్స్ హ్యాండిల్ ప్రొఫైల్‌పై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా దయాచౌదరి నే వ్యక్తి తనను లక్ష్యంగా చేసుకొని దూషణకు పాల్పడుతున్నాడనీ, అతనిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని చిరంజీవి పోలీసులను కోరారు. కొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి డిజిటల్ ప్లాట్ఫామ్‌లపై వైరల్ చేస్తున్నారని ఇటీవలే చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిరంజీవి పేరు, ఫొటోలు, గొంతును ఆయన అనుమతి లేకుండా ఎవరూ ఉపయోగించకూడదని సిటీ సివిల్ కోర్టు ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసింది. అయినా మెగాస్టార్ పేరును వాడడంపై ఆయన పోలీసులను ఆశ్రయించక తప్పలేదు.

## రక్త, స్వేదం చిందించటం.. కన్నీళ్లే నాకు తెలుసు

సినిమా సెలబ్రిటీలపై ట్రోలింగ్ అనేది సహజం. సినిమా వాళ్లను టార్గెట్ చేస్తూ ప్రతి విషయంపైనా స్పందిస్తూ సినిమా ఇండస్ట్రీలో ఆడ, మగ అనే తేడా లేకుండా ట్రోల్ చేస్తుంటారు. అయితే వీటిని కొందరు లైట్‌గా తీసుకుంటారు. మరికొందరు సీరియస్‌గా తీసుకుని రియాక్ట్ అవుతుంటారు. తాజాగా ట్రోలింగ్‌పై బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ రియాక్ట్ అయ్యారు. ఆయన సినిమా ఆడినా, ఆగకపోయినా నెటిజన్లు కామెంట్స్ చేస్తూనే ఉంటారు. సుజీత్ సర్కార్ దర్శకత్వంలో అభిషేక్ బచ్చన్ నటించి 'ఐ వాంట్ టు టాక్' చిత్రంలో ఆయన నటనకు గానూ అభిషేక్‌ను ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది. ఈ క్రమంలో ఓ నెటిజన్ అభిషేక్‌ను ట్యాగ్ చేస్తూ విపరీతంగా విమర్శించారు. అభిషేక్ అవార్డులు కొనుక్కుంటారిన కామెంట్ చేశారు. దీనిపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. నెటిజన్ ఏమన్నాడంటే 'అభిషేక్ ఎంతో మంచి వ్యక్తి, స్నేహశీలి అని విన్నాను. అయినా నటుడిగా ఆయనంటే నాకు ఇష్టం లేదు. ఎందుకంటే అవార్డులు కొనుక్కోవడం, కెరీర్‌లో సోలో బ్లాక్‌బస్టర్ లేకపోయినా, పీఆర్ ద్వారా ఎప్పుడూ అతని గురించి ఇండస్ట్రీలో మాట్లాడుకునేలా ప్లాన్ చేసుకుంటాడు. ఈ ఏడాది ఆయనకు 'ఐ వాంట్ టు టాక్' సినిమాకు ఫిల్మ్‌ఫేర్ వచ్చింది. డబ్బులు తీసుకున్న కొంతమంది విమర్శలకు తప్ప ఆ సినిమా ఎవ్వరూ చూడలేదు. కానీ సోషల్‌మీడియాలో హడావిడి చ్యూస్త, 2025 అభిషేక్ ఇయర్ అంటూ నానా రచ్చ చేశారు. ఇదంతా హాస్యాస్పదంగా అనిపించింది. ఆయనకంటే అద్భు మంచి నటుడు బాలీవుడ్‌లో చాలామందే ఉన్నారు. ఎన్నో హిట్లు అందుకున్నారు.



## నందు, అవికా గోర్ 'అగ్లీ స్టోరీ'...



నందు, అవికా గోర్‌హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ' . రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రణవ స్వరూప్ దీనికి దర్శకుడు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రవితేజ మహాదాస్యం, శివాజీ రాజా , ప్రజ్ఞా నయన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. %మూవీ రిలీజ్ డేట్ ను ప్రకటించిన సందర్భంగా దర్శకుడు ప్రణవ స్వరూప్ మాట్లాడుతూ, 'నిర్మాతలు నన్ను, నా కథను నమ్మి ఈ సినిమాని నిర్మించారు. వారు నాకు ఇచ్చిన సహకారంతో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా ఈ సినిమాను ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం. గతంలో రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. టీజర్ క్లైమాక్స్ లో నందు చెప్పిన డైలాగ్ ఇమేజినేషన్లో ఉన్న ప్రేమ రియల్ లైఫ్ లో ఉండదు అనే డైలాగ్ కి చాలా మంచి స్పందన లభిస్తోంది. ఇలాంటి డైలాగులు యూత్ ని ఆకట్టుకునే విధంగా ఇంకా ఎన్నో సినిమాలో ఉండబోతున్నాయి. తెలుగు ప్రేక్షకులకు ఈ సినిమా ఓ కొత్త అనుభూతిని కలిగిస్తుందని చెప్పగలను' అని అన్నారు.

## మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి




ప్రశాంత్ వర్మ పీవీసీయూ నుంచి విభిన్న కథలతో సినిమాలు ప్లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ ఏడాది ఓ సినిమాను ప్రకటించారు. ప్రశాంత్ వర్మ. పీవీసీయూ నుంచి వస్తున్న మూడో సినిమా 'మహాకాళి' ఫీమేల్ సూపర్ హీరో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రశాంత్ వర్మ కథ అందిస్తుండగా.. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహించనున్నారు. ఇందులో మహాకాళిగా కన్నడ నటి భూమి శెట్టి నటించనున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సూపర్ హీరోలు రానున్నారు' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. భూమి శెట్టి 'కింగ్డమ్' సినిమాలో కనిపించిన విషయం తెలిసిందే. ఇటీవల షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్ 50 శాతం పూర్తయినట్లు తెలిసింది.

Edited, Printed, Published & Owned by : NAMBURI CHINNA SAIDAIAH, VRO Colony, RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.), AP (State) and Printed at M/s VASANTH PRINTERS, 2-348/40, Main Road, MULAPALEM, GUNTUR- 515591, AP and Published at RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.) (A.P).
Editor : NAMBURI CHINNA SAIDAIAH, RNI/APTEL/2023/85189, E-mail : namburi.saidarao@gmail.com, Cell: 8919255756, 9866374146